హిందూపురంలో విద్యార్థుల హాల్‌టికెట్లు పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి పంపుతున్న అధ్యాపకులు

‘ఆయనొక్కడు...అసంతృప్తులు ఐదుగురు..!

◆విజయవాడలో మకాం వేసి ప్రయత్నాలు ◆‘అనంత’కు మరో అవకాశం దక్కేనా..!

అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఒకవైపు అయితే ..ఐదుగురు అసమ్మతి నేతలు ఇంకో వైపు అన్నట్టు ఉంది. అనంతపురం అర్బన్ నియోజకవర్గం టిక్కెట్టు అధికారికంగా ఖరారు కాకపోవడంతో టిక్కెట్టు ఆశిస్తున్న వారు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే అనంత వెంకటరామిరెడ్డికి టిక్కెట్టు ఖరారైనట్టు ప్రచారం నడుస్తోంది. అసమ్మతి నేతలు మాత్రం తమ ప్రయత్నాలను ఆపడం లేదు. రెండు రోజులుగా అక్కడే మకాం వేసి తమలో ఎవరో ఒకరికి అవకాశం కల్పించాలని అడుగుతున్నట్టు తెలుస్తోంది. గత ఎన్నికల సమయంలోనూ ఆయన ఒకవైపు, ఐదుగురు నేతలు ఒకవైపు ఉండి ప్రయత్నాలు సాగించారు. అధిష్టానం అనంత వెంకటరామిరెడ్డి వైపు మొగ్గు చూపింది. ఈసారి మార్పు చేపడితే తమకు అవకాశం కల్పించాలని చవ్వా రాజశేఖర్‌రెడ్డి, మహాలక్ష్మి శ్రీనివాసులు, వైటి.శివారెడ్డి, నదీమ్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డిలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా అటు మైనార్టీ, ఇటు బలిజ సామాజిక తరగతులు ఈ నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్నందు వీరికి అవకాశం కల్పించాలని అడుగుతున్నట్టు తెలుస్తోంది. అయితే అనంత వెంకటరామిరెడ్డి మాత్రం పార్టీలో తనకున్న పట్టుతో సైలెంట్‌గా తన స్థానాన్ని పదిలం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మద్దతుతో సాధించే పనిలోనున్నారు. అంతేకాకుండా ఈ ఐదేళ్లలో నగరంలో ప్రధాన రహదారులను పూర్తి చేయడం, అభివృద్ధి చేసి చూపించానని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా మద్దతు కూడా గట్టే పని కూడా చేస్తున్నారు. ఇప్పటికే గడపగడపకు కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలతోపాటు, తాను చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. అనంతపురం నగర పాలక సంస్థ పాలక వర్గంలో పట్టుపెంచుకున్నారు. తనకు అనుకూలంగా ఉండే వ్యక్తిని మేయరుగా అయ్యేటట్టు చేసుకోవడంలో ఆయన సఫలీకృతమయ్యారు. అసమ్మతి నేతలు ఆ పదవి కోసం పోటీపడినా వారికి కాకుండా తాను అనుకున్న వ్యక్తినే మేయరుగా చేసుకున్నారు. దీంతో నగరంలో ఎక్కడా ఎటువంటి సమస్యలేకుండా తానుకున్న విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయగలిగారన్న చర్చ నడుస్తోంది. సీనియర్ నాయకుడిగానూ అనంత వెంకటరామిరెడ్డి పేరుంది. 1996 నుంచి ప్రజాప్రతినిధిగా ఉంటూ వస్తున్నారు. ప్రారంభంలో ఆయన పార్లమెంటు సభ్యులుగా ఉంటూ వచ్చారు. 2019లోనే తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేశారు. దీంతో జిల్లా రాజకీయాల్లో ఆయనకంటే ఒక ప్రత్యేకమైన స్థానముంది. ఆయనకు టిక్కెట్టు మార్పు ఉండబోదని ఆ పార్టీ నేతలు సైతం చెబుతున్నారు. ఈయనకు కొంత అసమ్మతిని ముందు నుంచి ఎదుర్కొంటూ వస్తునే ఉన్నారు. ఆ ఐదుగురు నేతలు ఈసారైనా మార్పు చేపట్టి తమలో ఎవరికో ఒకరికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. అయితే అధిష్టానం ఈ మార్పునకు అంగీకరిస్తుందా లేక అనంత వెంకటరామిరెడ్డికే మరోమారు అవకాశం కల్పిస్తుందా అన్నది కూడా చూడాల్సి ఉంది. అసమ్మతి నేతలు మాత్రం రెండు రోజులుగా రాజధానిలోనే మకాం వేసి మార్పు చేపట్టాలని గట్టిగా పట్టుబడుతున్నారు.

‘రా.. కదలిరా..’ సభా స్థలాన్ని పరిశీలిస్తున్న రవీంద్ర, సవితమ్మ

4న ‘రా.. కదలిరా..’

చంద్రబాబు రాక - కియా వద్ద బహిరంగ సభ

ప్రజాశక్తి-పెనుకొండ

ఈ నెల 4వ తేదీ కియా మోటార్స్ కంపెనీ ఎదురుగా ‘రా.. కదలిరా..’ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఆ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హాజరవు తారని ఉమ్మడి అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జి కోవెలమూడి రవీంద్ర, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తెలిపారు. పట్టణంలోని సవితమ్మ కార్యాలయంలో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ సాయంత్రం 3 గంటలకు మండలంలోని ఎర్రమంచి గ్రామం కియా మోటార్స్ కంపెనీ ఎదురుగా సవితమ్మ పెట్రోల్ బంక్ పక్కన ‘రా.. కదలిరా..’ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు హిందూపురం పార్లమెంట్, పెనుకొండ నియోజకవర్గం నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు సవితమ్మ జిల్లా ఇన్‌ఛార్జితో కలసి బహిరంగ సభ నిర్వహించే స్థలాన్ని పరిశీలించారు. వారి వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా : ఎస్పీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఎస్పీ మాధవరెడ్డి పోలీసు సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలోని సమసాత్మక పోలింగ్ కేంద్రాలైన సికె.పల్లి, కుంటిమద్ది, రామగిరి, నాగసముద్రం, పోలేపల్లి, నసనకోట భానుకోట, కనగానపల్లి పోలింగ్ కేంద్రాలను ఎస్పీ శుక్రవారం పరిశీలించారు. ప్రస్తుతం అక్కడి పరిస్థితులపై పోలీసు సిబ్బంది గ్రామస్తులతో మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించే విధంగా పోలీస్ అధికారులు సిబ్బంది సన్నద్ధం కావాలన్నారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదుతో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ వెంట ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు, ఆయా మండలాల ఎస్ఐలు ఉన్నారు.

టిడిపిలో విభేదాలు లేవు

గోరంట్ల : మండల టిడిపి నాయకుల్లో ఎలాంటి విభేదాలు లేవని, టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ గెలుపునకు కలిసికట్టుగా పని చేస్తామని టిడిపి నాయకులు బాలకృష్ణచౌదరి, ఉత్తమరెడ్డి తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడుతూ మండల టిడిపిలో విభేదా లు ఉన్నాయని కొందరు వైసిపి పార్టీ నాయకులు సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెట్టడం తగదన్నారు. వైసిపి వారు ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా సవితమ్మ ఆధ్వర్యంలో టిడిపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు

ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యవర్గం ఎన్నిక

గుడిబండ : ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వినోద్‌కుమార్, సభ్యులుగా ఉదయ్, రుద్రేష్ పునీత్, గౌతమ్, రేవంత్, వినయ్, పవన్, తిప్పేస్వామిలను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని, విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. గుడిబండలో అర్ధాంతరంగా ఆపేసిన జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల భవనాలను ఏడాదిలోపు పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పాఠశాల ఎదుట రోడ్డుపై బైటాయించి ధర్నా చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రభుత్వ పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని కొనసాగించాలని డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

పది పరీక్షా కేంద్ద్రాన్ని మార్చొద్దు

◆ పాఠశాల ఎదుట విద్యార్థుల ఆందోళన ◆ ఎస్ఎఫ్ఐ, పూర్వ విద్యార్థుల మద్దతు

ప్రజాశక్తి-చిలమత్తూరు

గతం నుంచి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే పదోతరగతి పరీక్షలను ఇప్పుడు కూడా అక్కడే నిర్వహించాలని దానిని ప్రయివేటు పాఠశాలకు మార్చొద్దంటూ చిలమత్తూరు శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రయివేటు పాఠశాలకు పరీక్ష కేంద్రాన్ని మార్చడాన్ని నిరసిస్తూ శుక్రవారం నాడు విద్యార్థులు పాఠశాల ఎదుట రోడ్డుపై బైటాయించి ఆందోళన చేపట్టారు. వీరికి పూర్వ విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు శివకుమార్, బాలాజీ, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబావలి మాట్లాడుతూ చిలమత్తూరులో పొట్టి శ్రీరాములు పేరుతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష కేంద్రం నిర్వహణకు సంబంధించి అన్ని వసతులూ ఉన్నాయన్నారు. నాడు-నేడు, నాబర్డు కింద కోట్లాది రూపాయలు ఖర్చు చేసి బహుళ అంతస్తుల భవనాలను కూడా నిర్మించారన్నారు. స్వచ్ఛంద సంస్థలైన ఆర్డీటీ, సెహగల్ ఫౌండేషన్‌లు గదులు నిర్మాణంతో పాటు మౌలికవసతులూ కల్పించారని చెప్పారు. పాఠశాల చుట్టు ఎత్తైన ప్రహరీ ఉందన్నారు. తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులూ ఉన్నాయన్నారు. గతంలో తరగతి గదుల్లో విద్యార్థులు కూర్చొనేందుకు డెస్కులు ఉండేవన్నారు. ఇటీవల కాలంలో అవి లేకుండా పోయాయన్నారు. కేవలం డెస్కులు లేవన్న సాకు చూపి పరీక్ష కేంద్రాన్ని మార్చడం సరికాదన్నారు. గత 12 ఏళ్లుగా పరీక్షల సమయంలో ఇతర పాఠశాలల నుంచి డెస్కులు తెప్పించి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసేవారని తెలిపారు. ఈ ఏడాది అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. డెస్కుల ఏర్పాటుపై దృష్టి సారించకుండా దానిని సాకుగా చూపి పరీక్షా కేంద్రాన్ని ప్రయివేటు పాఠశాలకు మార్చడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును ప్రయివేటు పాఠశాలకు తాకట్టు పెట్టేలా విద్యాశాఖ అధికారులు నిర్ణయాలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామం నడిబొడ్డున ఉన్న పాఠశాలను కాదని గ్రామానికి దూరంగా ఉన్న ప్రయివేటు పాఠశాలలో కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో విద్యాశాఖ అధికారు లు ప్రయోజనాలు ఆశిస్తున్నారో తెలియజేయాల న్నారు.

ఎంఇఒపై ఆగ్రహం

పరీక్షా కేంద్రం కోసం విద్యార్థులు చేస్తున్న ఆందోళన విషయం తెలుసుకున్న ఎంఇఒ సల్మాన్‌రాజ్ అక్కడికి చేరుకున్నారు. పాఠశాలల్లో డెస్కులు లేని కారణంగానే పరీక్ష కేంద్రాన్ని మారుస్తున్నామంటూ ఎంఇఒ చెప్పుకొచ్చే ప్రయత్నం చేశారు. దీనిని పూర్వ విద్యార్థులు తిప్పికొట్టారు. గతంలో డెస్కులను ఇతర ప్రాంతాల నుంచి తెప్పించేవారని, ఇప్పుడు ఎందుకు ఆ పని చేయలేదని నిలదీశారు. దీంతో ఎంఇఒ సమాధానం చెప్పలేకు నీళ్లు నమిలారు. పరీక్ష కేంద్రం ఏర్పాటుపై డివైఇఒ, డిఇఒలతో మాట్లాడి రెండు రోజుల్లోపు ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శంకర్, గంగరాజు, బాలునాయక్, గంగప్ప, రామప్ప, జయరాం, నరేంద్ర, క్రిష్ణ మూర్తి, సోము, ప్రజా సంఘాల నాయకులు ప్రవీణ్ కుమార్, చందు, బ్రహ్మానందరెడ్డి, సదాశివరెడ్డితో పాటు పదోతరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

డిఇఒకు వినతి

చిలమత్తూరు శ్రీపొట్టి శ్రీరాములు జడ్పీ హైస్కూల్ పరీక్ష కేంద్రాన్ని ప్రయివేటుకు తరలించొద్దని కోరుతూ పూర్వవిద్యార్థులు, గ్రామ పెద్దలు పుట్టపర్తిలో డిఇఒ మీనాక్షికి వినతిపత్రం అందజేశారు. కేంద్రం తరలింపుపై హెచ్ఎం, ఎంఇఒ తప్పుడు నివేదికలు ఇచ్చారన్నారు. దీనిని పరిశీలించి కేంద్రాన్ని యథావిధిగా ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగించేలా చూడాలని కోరారు. ఇదే విషయాన్ని విజయవాడ విద్యాశాఖ అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. కేంద్రం మార్పునకు సంబంధించి వివరాలు సరిగా ఇవ్వని అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు తెలిపారు.

సకాలంలో చేరుకోని అంబులెన్స్.. వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-మడకశిర

సకాలంలో వైద్య సేవలు అంద క మండలంలోని జమ్మానిపల్లి గ్రామంలో శుక్రవారం నరసింహప్ప(62) మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు.. నరసింహప్ప ఉదయం పింఛను తీసుకుని అస్వస్థతకు గురై కుప్పకూలి పడిపోయాడు. ఉదయం 6.55 గంటల సమయమంలో 108 అంబులెన్స్‌కి ఫోన్ చేయగా మొదట కన్నడలో మాట్లాడారు.. ఆ తర్వాత మరో ఫోన్ ద్వారా చేయగా మడకశిర అంబులెన్స్ అందుబాటులో లేదని, మరో అంబులెన్స్‌కి కనెక్ట్ చేసి చెబుతామని కాల్ సెంటర్ నుంచి సమాధానం చెప్పారు. ఇంతలో కుటుంబ సభ్యులు ఆటోలో ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుండగా గట్టిగా అరుస్తూ కుప్పకూలి పడిపోయాడు. ఉదయం 7:36 గంగలకు 108 అంబులెన్స్ అక్కడికి చేరుకుంది. సిబ్బంది వెంటనే అతడికి సిపిఆర్ చేసినా ఫలితం లేకపోయిం ది. మడకశిర నుంచి జమ్మానిపల్లికి కేవలం 4 కి.మీ. దూరంగా ఉండగా అంబు లెన్స్ రావడానికి 40 నిమిషాలకు పైగా సమయం పట్టిందని సకాలంలో అంబులెన్స్ వచ్చి సిపిఆర్ చేసి ఉంటే అతడు బతికి ఉండేవాడేమో అని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

మృతుడి కుటుంబానికి సునీల్‌కుమార్ పరామర్శ

నరసింహప్ప మృతి విషయం తెలిసిన వెంటనే టిడిపి అభ్యర్థి సునీల్‌కుమార్ జమ్మానిపల్లి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంబులెన్స్ సకాలంలో రాకపోవడంతోఏనే నరసింహప్ప మృతి చెందాడని, అందుబాటులో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు సునీల్ కుమార్‌ను కోరారు.

టిడిపి అభ్యర్థిని మార్చండి

ప్రజాశక్తి-మడకశిర

నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్‌ను మార్చాలని నియోజకవర్గంలోని 5 మండలాల టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జులు డిమాండ్ చేశారు. పట్టణంలోని బాలాజీ నగర్‌లో పార్టీ కార్యాలయంలో శుక్రవారం యూనిట్ ఇన్‌ఛార్జులు కాంతరాజు, ఉగ్రేగౌడ్, ఎంజారప్ప, గురునాథ్, తిమ్మరాజు, నవీన్, రామచంద్ర విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు అభ్యర్థి ఎంపిక పట్ల పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. మార్పు చేయని పక్షంలో పార్టీ పదవులు, సభ్యత్వానికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

గడపగడపకూ వైసిపి

మడకశిర : మండలంలోని ఆర్.అనంతపురం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఎస్ఎల్.ఈరలక్కప్ప ఆధ్వర్యంలో ‘గడప గడపకూ’ కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి గ్రామంలో ఈరలక్కప్ప మాట్లాడుతూ సిఎం జగన్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, పలుమార్లు బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు రెండు బటన్లు నొక్కి మళ్లీ వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి మూర్తి, సర్పంచా లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, ఒక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ నళిని రంగయ్యగౌడ్, డైరెక్టర్ నాగరాజుగౌడ్, పట్టణ కన్వీనర్ పుట్ట కామప్ప, కరియన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

గోరంట్ల రూరల్ : మండలంలోని గౌనివారిపల్లి, సీనప్పపల్లి, చలమయ్యగారిపల్లి, కొండాపురం, కమ్మలవాండ్లపల్లి, జక్కసముద్రం, వానవోలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తహశీల్దార్ అక్బర్ బాషా పరిశీలించారు. తహశీల్దార్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ర్యాంపులు, తదితర సౌకర్యాలను పరిశీలించామన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

ఆర్‌బికెల్లో రబీ పంట వివరాల ప్రదర్శన

లేపాక్షి : మండలంలో రబీ సీజన్‌లో 12 రైతు భరోసా కేంద్రాల్లో ఇప్పటి వరకూ 1204 ఎకరాల్లో రైతులు వివిధ రకాల పంటలు సాగు చేసినట్లు ఎఒ శ్రీలత తెలిపారు. ఈ పంట నమోదు పూర్తవడం తో రైతు భరోసా కేంద్రాల్లో ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకూ ముసాయిదా జాబితాను ప్రదర్శించ డంతో పాటు గ్రామ సభ నిర్వహిస్తామన్నారు. రైతులు పంట నమోదు జాబితాను సరిచూసుకుని అభ్యంతరం ఉంటే సంబంధిత ఆర్‌బికెలో తెలిపితే సరి చేస్తారన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులకు వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు వర్తిస్తాయని ఎఒ తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

తొలి రోజు 363 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-హిందూపురం

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఒక్క నిమిషయం ఆలస్యమైన పరీక్ష కేంద్రానికి అనుమతి లేదన్న నిబంధనతో విద్యార్థులు పరుగు పరుగున కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 41 పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. 113 జూనియర్ కళాశాల్లో ప్రథమ సంవత్సరం ఇంటర్ చదువుతున్న 11,802 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వాల్సి ఉండగా 11.439 మంది హాజరు అయ్యారు. 363 మంది గైర్హాజరు అయినట్లు ఇంటర్ బోర్డు ప్రాంతీయ అధికారి సురేష్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేశారు. పరీక్షా కేంద్రాలు పలువురు అధికారులు తనిఖీలు చేశారు.

జగనన్న విద్యాదీవెన మెగా చెక్కును అందిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, తదితరులు

జగనన్న విద్యాదీవెన పంపిణీ

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జగనన్న విద్యాదీవెన కింద జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 34,169 మంది విద్యార్థులకు రూ.23.84 కోట్ల ప్రభుత్వం సాయం అందించారు. జగనన్న విద్య దీవెన ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన త్రైమాసిక పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ పంపిణీ జిల్లా స్థాయి కార్యక్రమాన్ని శుక్రవారం నాడు కలెక్టరేట్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అరుణ్‌బాబు, మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ ఛైర్మన్ మాతంగి తిప్పన్న, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శివరంగ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించేందుకు తల్లితండ్రులకు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న విద్యాదీవెన సాయాన్ని అందిస్తోందన్నారు. ఈ సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులకు మెగా చెక్కును అందజేశారు.

జెఎన్‌టియు విసి శ్రీనివాసరావుతో మాట్లాడుతున్న అమెరికా పెన్‌స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధులు

జెఎన్‌టియులో అమెరికా పెన్‌స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధులు

డిగ్రీ ప్రోగ్రాం, పరిశోధన సహకారంపై చర్చ

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు ఉపకులపతి ఆచార్య జివిఆర్.శ్రీనివాసరావు వర్శిటీ ఉన్నతాధికారులతో కలిసి అమెరికా పెన్‌స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధులతో శుక్రవారం నాడు కాన్ఫరెన్స్ హాల్లో భేటి అయ్యారు. అనంతపురం జెఎన్‌టియులో జరిగిన ఈ భేటిలో డిగ్రీ ప్రోగ్రాం, పరిశోధనలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జెఎన్‌టియు విసి మాట్లాడుతూ డిగ్రీ ప్రోగ్రాం, పరిశోధన సహకారం, ఫ్యాకల్టీ ఎక్సేంజ్ తదితర అంశాలపై చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్ స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టర్ హమీద్ అన్సార్, డాక్టర్ వెంకటరామన్, డాక్టర్ సాయి రామ్, డాక్టర్ టాడ్ క్లార్క్, టివి.రెడ్డి, యూనివర్సిటీ రెక్టార్ ఎం.విజయ కుమార్ , రిజిస్ట్రార్ సి.శశిధర్, ఫారిన్ ఆఫైర్స్ డైరెక్టర్ పి.సుజాత, వి.సుమలత, ఇ.కేశవరెడ్డి, సి.శోభాబిందు నగరు, ఎన్.విశాలి, విబి.చిత్ర, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారయణ, వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణ కాంతి, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ వేగవంతం చేయండి

అమరాపురం : మండలంలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా నోడల్ ఆఫీసర్ శివారెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 14,719 కార్డులు పంపిణీ చేయాల్సి ఉండగా 11,363 కార్డులు మాత్రమే పంపిణీ చేశారని, మిగిలిన వాటిని త్వరగా పంపిణీ చేయాలని ఆదేశించారు. మార్చి 3వ తేదీ ‘పల్స్ పోలియో’ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో ఎంపిడిఒ మునిస్వామి, ఇఒఆర్‌డి నాగముని, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

వైసిపి హయాంలో పేదల సంక్షేమానికి పెద్దపీట

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

సిఎం జగన్ సారథ్యంలోని వైసిపి పాలనలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని మంత్రి ఉషశ్రీ భర్త చరణ్‌రెడ్డి పేర్కొన్నారు. ‘ఆత్మీయ పలకరింపు’ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మండలంలోని కసిరెడ్డిపల్లి, హరిజనవాడ, అంబేద్కర్ కాలనీ, తిప్పరాజుపల్లి, జగనన్న కాలనీ, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. వాడ వాడకూ, గడప గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ కుల మతాలు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన వైసిపిని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. సిఎం జగన్ ఐదేళ్లలోనే రాష్ట్రాన్ని ఆదర్శ ఆంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి చేశారన్నారు. సంక్షేమ ఫలాలు అందాలన్నా, గ్రామ, వార్డు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు కొనసాగాలన్నా, ప్రజల వద్దకే అవినీతి రహిత పాలన అందాలన్నా ప్రజా సంక్షేమ మే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న జగన్‌నే మరోమారు సిఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి సరోజ నాగేనాయక్, ఉపసర్పంచి రాజారెడ్డి, వార్డు సభ్యులు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా సెంట్ర ల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి, గంపల రమణారెడ్డి, నాయకులు వెంకటశివారెడ్డి, హరినాథ్‌రెడ్డి, చౌరెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, విజయసింహారెడ్డి, సాయికృష్ణ, నాగరాజు, రవీంద్రారెడ్డి, నాగార్జునరెడ్డి, చందు పాల్గొన్నారు.

చరణ్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు

ఉరుసు ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కొత్తచెరువు : కొత్తచెరువులోని హాజరత్ సయ్యద్ షా మస్తాన్వలి ఉరుసు మహోత్సవంలో. పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు వైసిపి నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ మేనేజర్ అత్తాపూర్ రహిమాన్, జిల్లా వక్ఫబోర్డు ఉపాధ్యక్షులు షాజహాన్, మైనార్టీ నాయకులు హరీష్ అహ్మద్, తయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు.

తోటి కార్మికుడికి చేయూత

ఓబుళదేవర చెరువు : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఉంటున్న భవన నిర్మాణ కార్మికుడు వెంకటేష్‌కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. అతను నిరుపేద కావడంతో భవన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కార్మికులు చేయూతను అందించారు. ఈ మేరకు వారు శుక్రవారం రూ 7,500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పోరాటాల శ్రీరాములు, కుళ్లాయప్ప, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రవికుమార్, కేశవ, కె శ్రీనివాసులు, పి సూర్యనారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

పరిగి : మండలంలోని ఇండియన్ డిజైన్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ గార్మెంట్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఏపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేటి శ్రీధర్, ఎస్ఐ సత్యనారాయణ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఈశ్వరప్ప, రామాంజినప్ప తదతరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పుట్టపర్తి రూరల్ : అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాలల విద్యా కమిషనర్ సుకుమార్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శపాఠశాలల్లో ఆరవ తరగతి ప్రవేశానికి ఏప్రిల్ నెల 21న ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏ మండలంలో ఆదర్శ పాఠశాల ఉన్నదో అదే పాఠశాలలోని ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చౌడేశ్వరిదేవి ఆలయ వార్షికోత్సవం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని రాజేంద్రనగర్‌లో చౌడేశ్వరి దేవి ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఆలయ 7వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు రాజేంద్రనగర్ కాలనీతోపాటు మారుతినగర్, బాలాజీనగర్ కాలనీల నుండి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అన్నంవెంకటేశులు, ఉపాధ్యక్షులు సోమశేఖర్, కోశాధికారి బంధనాథం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్నుపై వడ్డీ మాఫీ

ధర్మవరం టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తి, ఖాళీ స్థలం పన్నుపై వడ్డీమాఫీ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాంకుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 31వతేదీలోగా ఏకమొత్తంగా పన్ను చెల్లిస్తే వడ్డి మాఫీ అవుతుందన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని కౌంటర్, ఆన్లైన్, నెట్ బ్యాంకింగ్, డెబిట్‌కార్డు ద్వారా పన్నులు చెల్లించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

నేడు టిడిపి విస్తృతస్థాయి సమావేశం

పుట్టపర్తి క్రైమ్ : టిడిపి కార్యాలయంలో శనివారం ఉదయం 10:30 గంటలకు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 4వ తేదీన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పెనుకొండలో పర్యటిస్తున్న సందర్భంగా తీసుకోవలసిన చర్యల గురించి సమావేశంలో చర్చిస్తారన్నారు. పెనుకొండ నుంచి ఎన్నికల శంఖారావం టిడిపి సూపర్ సిక్స్ పథకాలపై చంద్రబాబు వివరించనున్నారన్నారు. ఈ సమావేశానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

కదిరిలో క్రీడాపోటీలు

కదిరి టౌన్ : ఎన్‌వైకె వారి సహకారంతో అరుణ్ కుమార్ రూరల్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ వివేకానంద డిగ్రీ, పీజీ విద్యార్థులకు శుక్ర వారం క్రీడా పోటీలు నిర్వహించారు. మరో రెండు రోజులపాటు క్రీడా పోటీలు ఉంటాయని గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మెడల్స్ అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రామలింగారెడ్డి, ప్రిన్సిపల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇఇగా విశ్వనాథ్

హిందూపురం : హిందూపురం మున్సిపల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా విశ్వనాథ్ శుక్రవారం బాధ్యతలను స్వీరించారు. గత కొంత కాలంగా ఎంఇ పోస్టు ఖాళీగా ఉంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వనాథ్‌ను హిందూపురం ఎంఇగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా విశ్వనాథ్ చైర్‌పర్సన్ ఇంద్రజను మార్యద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు.

రిటైర్డ్ పోలీసులకు సన్మానం

పుట్టపర్తి రూరల్ : ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులను ఎస్పీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. హిందూపురం టూ టౌన్ భాస్కర్ ప్రసాద్ రాజు , కనగానపల్లి పిఎస్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి ఉద్యోగ విరమణ చేశారు. దీంతో వారిని, వారి కుటుంబసభ్యుల సమక్షంలో ఎస్పీ తన కార్యాలయంలో సన్మానించారు. ఎస్పీ మాధవరెడ్డి, అదనపు ఎస్పీ ఎన్. విష్ణు వారిని పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సుజాత, ఆర్ఐ రవికుమార్, సూపరింటెండెంట్ సరస్వతి, డిపిఒ, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య విధానపరిషత్‌లో నిబంధనలకు పాతర



ప్రజాశక్తి-హిందూపురం

వైద్య విధాన పరిషత్‌లో అధికారులు నిబంధనలకు పాతర వేశారన్న విమర్శలు వినపడుతున్నాయి. వైద్యవిధాన పరిషత్ అనంతపురం డిసిహెచ్ఎస్‌కు హిందూపురం జిల్లా అసుపత్రిలో విధులు నిర్వహించే డెంటల్ టెక్నీషియన్‌పై అంత ఇంట్రేస్టు ఎందుకు ఉందో తెలియదు గాని అతనికి పెద్దపీట వేస్తున్నారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. డెంటల్ టెక్నీషియన్‌ను జిల్లా అసుపత్రి నుంచి ఏకంగా మడకశిర ఏరియా అసుపత్రికి వర్క్ అడ్జస్టుమెంట్ కింద బదలీ చేశారు. బదలీ ఉత్తర్వులు నిబందనల ప్రకారం అసుపత్రి మెడికల్ సుపరింటెండెంట్‌కు ఈమెయిల్ లేదా పోస్టు ద్వారా పంపాల్సి ఉన్న ఏకంగా టెక్నీషియన్ చేతికి ఇచ్చి పంపడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం సర్వజన అసుపత్రి తర్వాత జిల్లా స్థాయి హోదా హిందూపురం ప్రభుత్వ అసుపత్రికి ఉంది. ఇక్కడ డెంటల్ విభాగంలో అన్ని వసతులు ఉండి, ఇద్దరు డెంటల్ వైద్య నిపుణులు ఉన్నారు. పళ్ల అన్ని ఊడి పోతే, కొలతలు తీసుకుని ఆ స్థానంలో అవసరం ఉన్న సమయంలో వాడుకునే విధంగా ప్లాస్టిక్ పళ్ల సెట్‌ను సిద్దం చేయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఉన్నాయి. అందుకోసం హిందూపురం జిల్లా అసుపత్రికి డెంటల్ టెక్నీషియన్ పోస్టును సెప్టెంబర్ 2022లో వైద్య విధాన పరిషత్ వారు కాంట్రాక్టు పద్దతిలో భర్తీ చేశారు. ఆ సమయంలో 53.58 మార్కులతో మెరిట్ లిస్టులో రెండవ స్థానంలో ఉన్నా ఎంఎన్. లోకేష్ అనే వ్యక్తికి పోస్టింగ్ ఇవ్వకుండా 51.58 మార్కులతో తృతీయ స్థానంలో ఉన్న బి. చైతన్యకు పోస్టింగ్ ఇచినట్లు సమాచారం. అయితే చైతన్య హిందూపురం అసుపత్రిలో చేరినప్పటి నుంచి ఏ రోజు పళ్ల సెట్‌ను సిద్దం చేసింది లేదు. ఎవరికి అమర్చింది లేదు. దీంతో గత వారం హిందూపురం జిల్లా అసుపత్రికి వచ్చిన అనంత డిసిహెచ్ఎస్ ను ఈ విషయంపై ప్రజాశక్తి ప్రశ్నించింది. దీంతో అతను ఏమి చేయాలో తెలియక హిందూపురం అసుపత్రిలో ఉంటేనే సమస్య అని తెలిసి చైతన్యను ఏకంగా ఏ మాత్రం పని లేని మడకశిర ఏరియా అసుపత్రికి అడ్మినిస్ట్రేటీవ్ కింద బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులను ఫిబ్రవరి 28న జారీ చేశారు. ఈ ఉత్తర్వులు ఈ-మెయిల్ లేదా రిజిస్టర్ పోస్టు ద్వారా జిల్లా అసుపత్రికి పంపాల్సి ఉంది. అయితే ఉత్తర్వులను సిద్దం చేసి బదలీ చేసిన చైతన్య చేతికి ఇచ్చి అసుపత్రికి పంపారు. బదలీ ఉత్తర్వులను తీసుకొచ్చిన చైతన్య వెంటనే తనను రిలీవ్ చేయాలని ఉత్తర్వులతో పాటు లేఖ ఇచ్చారు. ఉత్తర్వులను చూసిన మెడికల్ సుపరిటెండెంట్ రోహిల్ కుమార్ డిసిహెచ్ఎస్ ఉత్తర్వుల మేరకు మడకశిరకు బదలీ చేస్తు ఉత్తర్వులను ఇచ్చారు. పని రాదని తెలిసి పోస్టింగ్ ఇవ్వడమే కాకుండా ఈ విషయం బయట పడడంతో హుటహూటిన అతన్ని బదలీ చేయడంలో డిసిహెచ్ఎస్ ఇంత ఇంట్రేస్టు ఎందుకు చూపించారన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. పోస్టింగ్ సమయంలో గోల్ మాల్ జరిగిందని తెలిసి అనంత జిల్లా కలెక్టర్ చైతన్యను టెర్మినేట్ చేయాలని డిసిహెచ్ఎస్‌కు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు మెరిట్‌లిస్టులో రెండవ స్థానంలో ఉన్నా ఎం.ఎన్ లోకేష్ కోర్టును ఆశ్రయించి, దీనిపై స్టే తీసుకుని వచ్చారు. అయిన అతనికి పోస్టింగ్ ఇవ్వడంతో పాటు వేతనాలను చేయాలని హిందూపురం అసుపత్రి మెడికల్ సుపరిటెండెంట్‌పై ఒత్తిడి తెచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఏది ఎమైనప్పటికి చైతన్య పోస్టింగ్ విషయంలో పెద్ద అవినీతి జరిగిందని, అవినీతి పాల్పడిన డిసిహెచ్ఎస్ అతన్ని రక్షించుకోవాడానికే బదిలీ డ్రామా తెరపైకి తెచ్చారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపితే అన్ని అర్హతలు ఉన్నా నిరుద్యోగి లోకేష్‌కు న్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయి.

పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

కలెక్టర్ అరుణ్ బాబు

సమావేశంలో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

జిల్లాలో అర్హులైన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణాలు మంజూరు చేసి ప్రోత్సాహించాలని కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ చాంద్‌బాషా, అగ్నిమాపక విపత్తు నివారణ అధికారి శంకర్ రెడ్డి, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ మహబూబ్‌బాషా, ఎసిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ మహేష్, కాలుష్య నియంత్రణ శాఖ అధికారి కిషోర్, డిక్కీ జోనల్ ప్రెసిడెంట్ కోల వెంకటరమణ, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ పరిశ్రమలు యూనిట్ల స్థాపన కొరకు అర్హులై దరఖాస్తు చేసుకున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సంబంధిత బ్యాంకులు విధివిగా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. పుట్టపర్తి మండలానికి సంబంధించి విశ్వకర్మ లబ్ధిదారుల ఆన్ లైన్ జాబితాను మూడు రోజుల లోగా తనకు సమర్పించాలని జిల్లాలో ఉన్న పరిశ్రమలను ఆకస్మికంగా తనిఖీ చేసి వాటి పనితీరు గుర్తించి నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 1 నుంచి 20 వరకు ఎం హెచ్ ఎం ఈ కు ఫార్ములైజేషన్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో సర్వే చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయాల పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లలో వార్డ్ ఇమ్యూనిటీ సెక్రటరీలు ఎం ఇ ల వివరాలను సర్వే చేసి యాప్ ద్వారా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఎంఎస్ఎంఇ ఫార్ములా జేషన్ ప్రక్రియలో పరిశ్రమల శాఖ విభాగం, బ్యాంక్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ బ్యాంకుల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - కదిరి టౌన్

పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్ రెడ్డి కార్యాలయంలో శుక్రవారం తనకల్లు మండలం ఈతోడు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసిపిలోకి చేరాయి. కదిరి వైసిపి సమన్వయ కర్త మక్బూల్ అహ్మద్ సమక్షంలో 20 కుటుంబాలకు చెందిన సభ్యులు వైసిపిలో చేరారు. వీరికి వైసిపి సమన్వయకర్త మక్బూల్, మాజీ సర్పంచి బత్తల వెంకటరమణ వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రమణరెడ్డి, రమేష్, మహేష్, శంకరప్ప, సోముశేఖర్, ఉత్తప్ప, జయరాం, మారప్ప, నరసింహులు ,అంజినప్ప, చిన్న బావన్న, గణేష్, నరసింహులు, నరేష్ తదితరులు వైసిపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, నరసింహారెడ్డి, శివారెడ్డి, షాన్వాజ్, అశోక్ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిగి : పరిగి మండల వ్యాప్తంగా పలు పార్టీలకు చెందిన నాయకులు మంత్రి ఉష శ్రీ చరణ్ ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీర లింగేశ్వర స్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో భాగంగా మండలంలోని కాంగ్రెస్, టిడిపి, ఇతర పార్టీలకు చెందిన 150 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నాయి. మంత్రి వీరికి వైసీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ప్రభాకర్, కన్వీనర్ నరసింహమూర్తి, లక్ష్మీదేవి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పరిగిలో పార్టీలోకి చేరిన వారితో మంత్రి ఉషశ్రీ చరణ్

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని ఎనమలపల్లి గ్రామ సమీపంలో ఓబులేశ్వర స్వామి కొండపై అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులు గ్రామ ప్రజలు ఈ ఆలయ నిర్మాణానికి భక్తులు తమవంతు సహాయ సహకారం అందించి ఆలయ నిర్మాణానికి తోడ్పడాలని, అయ్యప్ప ఆలయ కమిటీ, ఏనుములపల్లి గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం విజయ్ గురుస్వామి, ముదుగుబ్బ ,యర్రప్ప గురుస్వామి, ఒడిసి పాచర్ల ఆంజనేయులు గురుస్వామి, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద నాయుడు, శ్రీనివాసులు వేణు ఓబుళరెడ్డి, రమణ, నరసింహులు, చెన్నకేశవలు, తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి కబడ్డీపోటీలకు ధర్మవరం విద్యార్థి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు తమ కళాశాలకు చెందిన శ్రీనివాసులు ఎంపికైనట్టు కెహెచ్ ప్రభుత్వడిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 29న బత్తలపల్లి ఆర్డీటీ క్రీడామైదానంలో నిర్వహించిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఎంపిక పోటీలలో తమ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి శ్రీనివాసులు పాల్గొని ప్రతిభ కనబరచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థి నెల్లూరు జిల్లాలోని కొవ్వూరులో ఈనెల 8వతేదీ నుంచి 10వతేదీ వరకు జరిగే 71 వ అంతరాష్ట్ర సీనియర్ కబడ్డీ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ప్రతిభా విద్యార్థిని ప్రిన్సిపల్‌తో పాటు పీడీ ఆనంద్, అధ్యాపకులు చిట్టెమ్మ, షమీవుల్లా, కిరణ్‌కుమార్, గోపాల్‌నాయక్, భువనేశ్వరి, స్వామి, పుష్పావతి, సౌజన్యలక్ష్మీ అభినందించారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

కదిరిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

వైసిపి ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన అన్నారు. స్థానిక కొత్తపేటలోని 38 వార్డులో శుక్రవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా టిడిపి రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళలు ముతుకూరుబీబీ, మాదన మహేశ్వరి,భీమనేని గీతావాణి, స్వర్ణకుమారి, మున్నీ, భాను, నాగరత్న, శారద, సునంద, మీనాక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : రాష్ట్ర అభివృద్ధి టిడిపి, జనసేన కూటమితోనే సాధ్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ సతీమణి యశోద దేవి అన్నారు. ఈ మేరకు ఆమె శుక్రవారం పట్టణం 4వ వార్డులో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు మోపురిశెట్టి చంద్రశేఖర్, గంగయ్య, పాల ఆంజనేయులు, హమద్ అలీ, శ్రీనివాసులు, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు విశ్వనాథ్, బీసీ సెల్ అధ్యక్షులు నాగప్ప, రాఘవ, నాగభూషణం, మహిళ నాయకురాలు గంగ రత్నమ్మ , ఫరీదా, సుశీల, ప్రమీల, ప్రేమలత, ఐటీడీపీ మన్సూర్, జునైద్, పవన్, జనసేన నాయకులు కిన్నెర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : అట్టడుగు వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబునాయుడు ష్యూరిటీ అనిటీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతంకాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బీరేగోపాలక్రిష్ణ పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ పట్టణ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో 17వ వార్డులో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమనేని ప్రసాద్‌నాయులు, నాగూర్ హుస్సేన్,శీలామూర్తి, రాళ్లపల్లిషరీఫ్, జిలకరశీన, కరెంటు ఆది, గోసలశ్రీరాములు, పోసనిశ్రీనివాసులు, చట్టా లక్ష్మీనారాయణ, అత్తర్ రహీంబాషా తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో శ్రమిస్తే విజయం తథ్యం

ప్రజాశక్తి - హిందూపురం

విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఆ లక్ష్య ఛేదన కోసం క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమిస్తే విజయం వారి వెంటే ఉంటుందని హిందూపురం జోన్ ప్రైవేట్ స్కూల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు సూచించారు. మార్చి 18 నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో హిందూపురం జోన్ ప్రైవేట్ స్కూల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో హిందూపురం జోన్ వ్యాప్తంగా ఉన్నా 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన విద్యా సామాగ్రినిశుక్రవారం పట్టణంలోని చిన్మయ పాఠశాలలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఏ కళాశాలకు వెళ్లిన గతంలో చదువుకున్న పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల గౌరవాన్ని పెంపొందించే విధంగా ఆయా కళాశాలల్లో మెలగాలని అన్నారు. విద్యార్థులందరూ సమయపాలన పాటిస్తూ మంచి మార్కులు సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వేణు గోపాల్, ట్రెజరర్ రియాజ్, చిన్మయ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు సరళ, మహేష్, చంద్ర, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేస్తున్న పాంచజన్య శ్రీనివాసులు

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

వినియోగదారులకు తమ హక్కుల గురించి అవగాహన ఉండాలని ఉమ్మడి అనంతపురం జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు ఎం శ్రీలత తెలిపారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. వస్తువులు, సేవలు, నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రామాణికం వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునే హక్కును కలిగి ఉండటమే ఈ హక్కు యొక్క ఉద్దేశం అన్నారు. ఈనెల 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం దేశంలో 1986లో వినియోగదారుల ప్రయోజనార్థం వారి హక్కుల పరిరక్షణ కోసం చట్టం రూపొందించిందన్నారు. వినియోగదారులు మోసానికి గురైనప్పుడు ఫోరంలో కేసులు వేసి పరిహారాన్ని పొందడం హక్కుగా భావించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన లేకపోవడంతో ఎంతో మోసపోతున్నారన్నారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో వినియోగదారుల హక్కులకై ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. ప్రతి వస్తువు కొనే ముందు నాణ్యతగా ఉన్నాయా కాల పరిమితి ఉందా లేదా అని చూసుకోవాలన్నారు.

'వైసిపి పాలనలోనే పేదల అభివృద్ధి'

బుక్కపట్నం : వైసిపి పాలనలోనే పేదల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, వైసిపి హిందూపురం పార్లమెంటు సమన్వయకర్త శాంతమ్మ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి వైసిపి చేపట్టిన అభివృద్ధి పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రం,విలేజ్ క్లినిక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, అగ్రి అడ్వైజర్ చైర్మన్ రమణారెడ్డి, సర్పంచి హుస్సేన్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కొత్తచెరువు : ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో 2024 - 25 సంవత్సరానికి గాను 5, 6 ,7 ,8 తరగతులు, జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో మీనాక్షి కోరారు. ప్రవేశ పరీక్షల కొరకు దరఖాస్తులను విద్యార్థులు మార్చి 31వ తేదీ లోపల ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు ఏప్రిల్ 25వ తేదీ జిల్లా ప్రధాన కేంద్రంలో ఈ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ నాగరాజు, సూపరింటెండెంట్ పురుషోత్తం ప్రసాద్, సిఎంఒ అబ్దుల్ మాలిక్, మురళీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'

బత్తలపల్లి : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చేపట్టినట్లు ఎంపీపీ బగ్గిరి త్రివేణి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తంబాపురం విలేజ్ హెల్త్ క్లినిక్ వద్ద సర్పంచు సానే జయచంద్రారెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యులు తేజశ్రీ, రామకృష్ణ స్పెషలిస్టు డాక్టర్లు పలువురికి చికిత్సలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా నిత్యావసర సరుకుల సరఫరా

బత్తలపల్లి : ప్రతి రేషన్ కార్డుదారునికి ప్రభుత్వం నుంచి సరఫరా అయ్యే నిత్యావసర వస్తువులను అందించాలని డిఎస్ పిజి.వంశీకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బత్తలపల్లిలోని ఇందిరమ్మ కాలనీలో ఎండియు వాహనం ద్వారా జరుగుతున్న నిత్యావసర వస్తువుల పంపిణీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మార్చి నెల కోటా నుంచి ప్రభుత్వం అందిస్తున్న రాగి పిండి నాణ్యతను పరిశీలించారు. ఈ కారక్రమంలో సీఎస్ శారద తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో యువత ఓటు కీలకం

పుట్టపర్తి అర్బన్ : ప్రజాస్వామ్య దేశ అభివృద్ధిలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని యువత తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, స్వీప్ నోడల్ అధికారి శివరంగ ప్రసాద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన మోడల్ పోలింగ్ కేంద్రం వద్ద యువ విద్యార్థులకు ఈవీఎం ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు పొందిన తరువాత దానిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది చాలా శక్తివంతమైనదని ప్రజలకు సుపరిపాలన అందించడంలో మంచి నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తిని ఎన్నుకోవడానికి ఓటు హక్కు ఎంతో కీలకమని అన్నారు. వచ్చే ఎన్నికలలో యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు మంచి నేతలను ఎన్నుకొని చట్టసభలకు పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్న అధికారి

కేంద్ర బలగాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు : ఎస్పీ

పుట్టపర్తి రూరల్ : శ్రీ సత్య సాయి జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సెంట్రల్ ఫోర్స్ విభాగాలకు, ఇతర ముఖ్య అధికారులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఎస్పీ మాధవరెడ్డి అధికారులకు సూచించారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో వుండి ఎన్నికల విధులు నిర్వహించే క్రమంలో కేంద్ర ఎన్నికల అధికారులకు , సిబ్బందికి బస, మౌలిక వసతులు ఏర్పాటు చేసే ప్రాంతాలను ఎస్పీ శుక్రవారం పరిశీలించారు. కేంద్ర బలగాల సిబ్బందికి ఆశ్రయం కలిగించేందుకు,వారికి కావాల్సిన మౌళిక సదుపాయాలు, వసతులు మొదలైన విషయాలకు సంబంధించి పెనుగొండలో డీఎస్పీ తో కలసి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలలో ఇండోర్ స్టేడియం సమీపం వద్ద ప్రాంతాల్లో పర్యటించి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఎన్నికల సందర్భంగా జిల్లాకు వచ్చే సిబ్బందికి బస, కొరకు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో పర్యటించి అక్కడ ఉన్న భవనాల్లో ఉన్న మౌలిక సదుపాయాలను గురించి క్షేత్ర స్థాయిలో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ బాబ్‌జాన్, సైదు, సిఐ యుగంధర్, ఎస్ఐ రాజేష్ పాల్గొన్నారు.

సంక్షేమానికే పట్టం కట్టండి

కదిరి టౌన్ : రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిత్యం శ్రమిస్తున్నారని ప్రజాసంక్షేమాన్ని కోరుకుంటున్న వైసిపికి వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలని వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త బిఎస్ మక్బూల్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తొమ్మిదవ వార్డులో కౌన్సిలర్ రేష్మనాసిర్ ఆధ్వర్యంలో ఆయన పర్యటించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభివృద్ధే వైసిపి ప్రధాన ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పరికి సాధిక్‌బాషా, ఎఫ్ఎండి ఇస్మాయిల్, సాదత్ అలీ ఖాన్, ఫర్హానాఫయాజ్, గోపాలకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ధర్మవరం టౌన్ : నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ప్రతి బూత్ కమిటీ సభ్యులు గ్రామస్థాయి నాయకులు వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల నాయకులు ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలన్నారు. కేవలం అభివద్ధి ధ్యేయంగా పనిచేస్తూ నియోజకవర్గాన్ని అభివద్ధి వైపుకు తీసుకెళుతున్నామని తెలిపారు.

పారిశుధ్యం మెరుగుకు ప్రాధాన్యత

హిందూపురం: పారిశుధ్య మెరుగులో శానిటేషన్ కార్యదర్శులది కీలక పాత్ర అని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం వివిధ డివిజన్ లలో కార్మికుల మాస్టర్లనుకమిషనర్ తనిఖీ చేశారు. శానిటేషన్ కార్యదర్శులు పారిశుధ్య కార్మికుల హాజరు తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. కార్మికులు విధుల్లో పాల్గొనేటప్పుడు ఆరోగ్యం పై దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా పురపాలక పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్, సచివాలయ, పారిశుధ్య కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.